06ATP27_06ATP27.qxd 20-06-2025 PM 10:42 Page 1



## యోగాతో దీర్ఘకాలిక రోగాల నుండి ఉపశమనం

**-ప్రభుత్వ జూనియర్, బాలికల జూనియర్ కళాశాలల్లో యోగాపై శిక్షణ**



ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో విద్యార్థులకు యోగాపై అవగాహన కల్పిస్తున్న యోగా గురువు నాగమల్లి ఓబులేష్

ఉరవకొండ, జూన్ 20 ప్రభాతవార్త

యోగాతో దీర్ఘకాలిక రోగాల నుండి ఉపశమనం లభిస్తుందని యోగా గురువు నాగమల్లి ఓబులేష్ అన్నారు. పట్టణంలోని స్థానిక ప్రభుత్వ



బాలుర, బాలికల జూనియర్ కళాశాలల్లో విద్యార్థులతో ఆసనాలు వేయిస్తున్న యోగా గురువు నాగమల్లి ఓబులేష్

జూనియర్, బాలికల జూనియర్ కళాశాలలో శుక్రవారం అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా కామన్ యోగా ప్రోటోకాల్‌పై విద్యార్థినీ విద్యార్థులతో సాధన చేయించారు. ఈ సందర్భంగా యోగా గురువు నాగమల్లి ఓబులేష్ మాట్లాడుతూ విద్యార్థులకు ఆసనాలు, ప్రణాయామం చేయడంవల్ల చేకూరే ప్రయోజనాలను వివరించారు. యోగా సర్వ మానవాళికి లభించిన దివ్య ఔషదమని ఎవరైనా తమ జీవనంలో యోగాను భాగం చేసుకుంటారో వారి మానసిక, శారీరక ఒత్తిడులను జయించి ఆయుష్షును పెంపొందించుకొని ఆరోగ్యవంతమైన, ప్రశాంతమైన, సుఖమయ జీవితాన్ని అనుభవిస్తారన్నారు. మందులతో నయంకాని ఎన్నో జబ్బులు యోగాసనాలు, ప్రణాయామంతో నయం అవుతాయని వివరించారు. ఈ కార్యక్రమంలో ఆయా కళాశాలల ప్రిన్సిపాల్, ఇంచార్జ్ ప్రిన్సిపాల్, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## వ్యవసాయం గిట్టుబాటుకాక యువరైతు బలవన్మరణం..!

-వ్యవసాయం కోసం చేసిన అప్పులు రూ.10 లక్షలు పేరుకుపోయిన ఫలితం-సాగు చేస్తున్న భూమిలోనే పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న దైన్యం




పురుగుల మందుతాగి ఆత్మహత్య చేసుకున్న యువరైతు చంద్రక్కగారి ఆంజినేయులు, యువరైతు ఆంజినేయులు (ఫైల్‌ఫోటో)

ఉరవకొండ, జూన్ 20 ప్రభాతవార్త

వ్యవసాయం గిట్టుబాటుకాక అప్పులు పెరిగిపోయి యువరైతు చంద్రక్కగారి ఆంజినేయులు (19) పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న ఘటన ఉరవకొండ మండల పరిధిలోని ఆమిద్యాల గ్రామంలో శుక్రవారం చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు, పోలీసుల ద్వారా తెలిసిన మేరకు వివరాల్లోకి వెళితే...దాదాపు నాలుగేళ్ళ క్రితం తండ్రి మరణించడంతో కుటుంబ భారాన్ని మోస్తూ వస్తున్న యువరైతు ఆంజినేయులు పెద్దల నుండి సక్రమించిన 3 ఎకరాల భూమితోపాటు పెన్నహోబిళం లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి చెందిన మరో 5 ఎకరాల భూమిని కౌలుకు తీసుకొని అందులో పంటలు సాగు చేస్తూ వస్తున్నాడు. అయితే గత రెండు, మూడు సంవత్సరాలుగా పంటలు సరిగ్గా పండక, పంటలు పండినా గిట్టుబాటు ధరలేక నష్టాలు చవిచూడాల్సి వచ్చింది. దీంతో వ్యవసాయం కోసం చేసిన అప్పులు 10 లక్షల రూపాయలకుపైనే పేరుకుపోవడంతో వాటిని ఎలా తీర్చాలని నిత్యం మదనపడేవాడని సమాచారం. ఈక్రమంలో శుక్రవారం ఉదయం కౌలుకు చేస్తున్న పొలానికి వెళ్లి అక్కడే వివిధ రకాల పురుగుల మందునుతాగి ఇంటికి వచ్చి అపస్మారక స్థితిలో పడి ఉండగా కుటుంబ సభ్యులు, స్థానికులు అతన్ని హుటాహుటిన ఉరవకొండ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఇక్కడ ఆంజినేయులును పరీక్షించిన వైద్యులు అతను అప్పటికే మృతి చెందాడని నిర్ధారించారు. మృతునికి తల్లి మంజమ్మతోపాటు వివాహితులైన ఇద్దరు అక్కలు ఉన్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని మృతదేహానికి శవపరీక్షల అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించారు.

## యోగా మన జీవన విధానం

**- యోగా భారత దేశం ప్రపంచానికి అందించిన వరం - జడ్పిటిసి**



యోగా కార్యక్రమంలో మాట్లాడుతున్న జడ్పిటిసి

అగళి, జూన్ 20 ప్రభాతవార్త

శనివారం రోజు విశాఖలో పెద్ద ఎత్తున యోగా కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. అందుకు ప్రధాని మోదీ హాజరవుతారు. అందులో భాగంగా అగళి మండలంలో కూడా యోగా నిర్వహించాలని, దానిపై ప్రత్యేక సమావేశాన్ని ఎంపిడిఓ కార్యాలయంలో ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా హాజరైన జడ్పిటిసి ఉమేష్, యోగా గురించి వివరించారు. యోగా చేయడం వల్ల ఆరోగ్యం బాగుండటమే కాకుండా ప్రశాంతంగా ఉండటంతోపాటు, యోగా మన జీవన విధానం అని యోగాను భారతదేశం ప్రపంచానికి అందించిన గొప్పవరం అన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు సుబ్బారావు, ఎంపిడిఓ యాగవేంద్ర, డా.శివానంద, ఎంఈఓ చంద్రశేఖర్‌నాయుడు, ప్రత్యేక అధికారి చంద్రశేఖర్, ఏపిఓ మంజునాథ్, ఎంపిటిసి సురేష్, మార్కెట్‌యార్డు డైరెక్టర్లు ఎమ్మార్ శివరాములు, శిల్పా కెంచు యాదవ్, మండల స్థాయి అధికారులు, విఆర్ఓలు, పంచాయితీ కార్యదర్శిలు మండల స్థాయి ఉద్యోగులు హాజరయ్యారు.

## ఘనంగా మహాలక్ష్మి పూజలు

అగళి, జూన్ 20 ప్రభాతవార్త



రత్నగిరి గ్రామంలో వెలిసిన పురాతన కొల్హాపురి మహాలక్ష్మి అమ్మవారి పూజలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ఏడాది పొడవునా అమ్మవారికి భక్తులు పూజలు నిర్వహిస్తుంటారు. గంగపూజ, కొల్హాపురి మహాలక్ష్మికి గన్నేరు పూలతో అలంకరించిన హారతుల(బోనాల)ను ఏర్పా టుచేసి పూజలు చేయడం ఆనవాయితీ. ఏడాదికోసారి నెల రోజులకోసారి జాతర జరుగుతుంది. దేవి పూజలో పాల్గొంటే అన్ని శుభాలు కలుగుతాయని, శుభాలు జరుగుతాయని, ఐశ్వర్యం సిద్ధిస్తుందని, దీర్ఘకాలిక రోగాలు నయం అవుతాయని భక్తుల విశ్వాసం.

## డిప్యూటీ ఎంపీడీవోగా వెంకటేష్ చౌదరి బాధ్యతలు..

ధర్మవరం రూరల్ జూన్ 20 ప్రభాతవార్త



బాధ్యతలు తీసుకున్న డిప్యూటీ ఎంపీడీవోని అభినందిస్తున్న సర్పంచ్ ముత్యాల నాయుడు

ధర్మవరం డిప్యూటీ ఎంపీడీవోగా ఏలూరు వెంకటేష్ చౌదరి శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ డిప్యూటీ ఎంపీడీవోగా విధులు నిర్వహిస్తున్న మమతా దేవి బదిలీపై వెళ్లగా ఖాళీగా ఉన్న ఆస్థానానికి అనంతపురం జిల్లా తాడిపత్రి మండలం డిప్యూటీ ఎంపీడీవోగా విధులు నిర్వహిస్తున్న వెంకటేష్ చౌదరి సాధారణ బదిలీల్లో భాగంగా ధర్మవరం మండల కార్యాలయంలో ఆ స్థానం బాధ్యతలకు వెంకటేష్ చౌదరిని నియమించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విధి నిర్వహణలో మండల పరిధిలో ప్రజ్నలదరికీ అందుబాటులో ఉంటూ ఎప్పటికప్పుడు ప్రజల సమస్యలను పరిష్కరిస్తూ... తన తోటి ఉద్యోగులతో కలసి మెలసి ఉంటూ విధులు కొనసాగిస్తానని ఆయన తెలిపారు. బాధ్యతలు తీసుకున్న డిప్యూటీ ఎంపీడీవో ని పలువురు మండల కార్యాలయ సిబ్బంది అభినందనలు తెలిపారు. ఈ క్రమంలో భాగంగా మండల తెదేపా నాయకులు ఉప్పునేసినపల్లి గ్రామ సర్పంచ్ ముత్యాల నాయుడు, డిప్యూటీ ఎంపీడీవోకి పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలియజేశారు.

## 50 శాతం రాయితీ పై దానా పంపిణీ

బత్తలపల్లి జూన్ 20 ప్రభాతవార్త



రైతులకు పశువుల దాన పంపిణీ చేస్తున్న నాయకులు, అధికారులు

రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో 50 శాతం సబ్సిడీ తో పాడి రైతులను ఆదుకునేందుకు పశువులకు సమీకృత దానా పంపిణీ చేస్తున్నట్లు పశువైద్యశాల ఏడి శ్రీనివాసులు, వైద్యాధికారి గురునాథ్ రెడ్డి, వివిధ పార్టీల నాయకులు పేర్కొన్నారు. 50 కిలోల దానా పూర్తి ధర రూ.లు 1110/ కాగా 50 శాతం సబ్సిడీ పోను రైతులు రూ.లు :555/ కట్టాలన్నారు. పాడి పశువులు కలిగిండి, ఆధార్, బియ్యం కార్డు ఉన్న రైతులకు దానా పంపిణీ చేస్తామన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పాడి రైతులు పశు దానా ను తీసుకొని పాడి పశువులకు ఉపయోగించి పాల ఉత్పత్తి పెంచి ఆర్థికంగా ఎదగాలన్నారు. అదేవిధంగా సబ్సిడీ తో అందిస్తున్న పశుగ్రాస విత్తనాలు 5కిలో ల పాకెట్ 115 రూపాయలు కు పశు వైద్య శాలలో అందుబాటులో ఉన్నాయన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాడి రైతులు, పశువైద్య సిబ్బంది సురేష్, తిరుపతయ్య,మారుతీ, రాము, హనీఫ్, బిజెపి మాజీ మండల కన్వీనర్ ఆకులేటి వీరనారప్ప, బిజెపి మండల కన్వీనర్ ఆకులేటి భాస్కర్, జనసేన పార్టీ రవి, తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## అవార్డు గ్రహీతకు ఘన సన్మానం



అవార్డ్ గ్రహీతను సన్మానిస్తున్న చంద్రశేఖర్

మడకశిర జూన్ 20 ప్రభాతవార్త: ఉత్తరప్రదేశ్ రాష్ట్ర కేంద్రంగా నడుస్తున్న భారత్ గౌరవ్ సమ్మాన్ అవార్డును డాక్టర్ కొనంకి శ్రీధర్ అందుకొన్న సందర్భంగా రాష్ట్ర కిసాన్ మోర్చా రాయలసీమ జోనల్ ఇంచార్జ్ చంద్రశేఖర్ ఘనంగా సన్మానించారు. నిరంతరం పేదల పట్ల,రోగుల పట్ల,ఖరీదై న వైద్య సేవలను కేవలం 10 రూపాయలకే అందిస్తూ, జిల్లా చరిత్రలోనే తనకంటూ ప్రత్యేకత ను చాటుకొన్నారని పేర్కొన్నారు. ఇప్పటివరకు ప్రతి దినం, (పది రూపా యల వైద్యంతోనేబిపిఎల్) ఎటువంటి దాతలు సహకారం గాని ,హుండీలు గాని, ఆర్గనైజేషన్‌గాని చందాలుగాని సొసైటీగాని, ఫండ్స్‌గాని లేకుండా, అనేక నెలలుగా కొన్ని వేల మందికి, వైద్య సేవలందించినందుకు గాను ఉత్తరప్రదేశ్ రాష్ట్ర కేంద్రంగా నడుస్తున్న భారత్ గౌరవ్ సమ్మాన్ అవార్డును వారి సంస్థ ప్రతినిధులు శ్రీ లక్ష్మీ మెడికల్ సెంటర్‌లో పర్యటించి. అవార్డును ప్రకటించిన సందర్భంగా బిజెపి కిసాన్ మోర్చా రాయలసీమ జోనల్ ఇంచార్జ్ ఎస్ చంద్రశేఖర్ డాక్టర్ కొనంకి శ్రీధర్ ని శాలువాతో ఘనంగా సన్మానించి ఆత్మీయ అభినందనలు తెలిపారు. రాయలసీమ కిసాన్ మోర్చా జోనల్ ఇంచార్జ్, చంద్రశేఖర్ వారి కుటుంబ సభ్యులు, శుక్రవారం శ్రీలక్ష్మి ఎముకలు నరముల ఫిజియోథెరపీ మెడికల్ రిహాబిలిటేషన్ సెంటర్ లో ఆత్మీయ పూర్వకంగా కలిసి ఆయన్ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ దంపతులకు మెడికల్ సెంటర్ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలిపారు.

## డిప్యూటీ తహసిల్దార్ గా బాధ్యతలు స్వీకరించిన కే.స్వాతి

పెనుకొండ జూన్ 20 ప్రభాతవార్త

పట్టణంలో తహసిల్దార్ కార్యాలయం డిప్యూటీ తహసిల్దార్ గా కే స్వాతి శుక్రవారం పదవి బాధ్యతలు చేపట్టారు. ఆమె ఇటీవల పుట్టపర్తి లోని ఆర్డీవో కార్యాలయం లో డిప్యూటీ తహసిల్దార్ గా పనిచేస్తూ బదిలీపై వచ్చారు. గత కొన్ని నెలలుగా ఖాళీగా ఉన్న డిప్యూటీ తహసిల్దార్ పోస్టును భర్తీ చేయడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. గతంలో ఇక్కడ పనిచేసిన డిప్యూటీ తహసిల్దార్ దర్బార్ వలీని రీ సర్వే డిప్యూటీ తహసిల్దార్ గా బదిలీ చేయడంతో ఖాళీగా ఉండేది. కొన్ని నెలల తర్వాత డిటి పోస్ట్ ఎట్టకేలకు భర్తీ చేయడంతో ప్రజలు సంతోషం వెలిబుచ్చారు. బాధ్యతలు సక్రమంగా నిర్వహిస్తాడిప్యూటీ తహసిల్దార్ కే స్వాతిప్రభుత్వం తనకు అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తానని డిప్యూటీ తహసీల్దార్ కే స్వాతి తెలిపారు. గతంలో తాను ఇక్కడ రెవిన్యూ ఇన్స్పెక్టర్ గా పనిచేసిన అనుభవం తో పెనుకొండ మండలంలో సమర్థవంతంగా సమర్థవంతంగా విధులు నిర్వహిస్తానన్నారు.

## దళిత సర్పంచిని అవమానించిన వారిపై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేయాలి

వజ్రకరూరు జూన్ 20, ప్రభాతవార్త



సర్పంచ్ జగదీష్

కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తయిన సందర్భంగా జూన్ 16న కర్నూలు జిల్లాలోని ఆదోని మండలం ధనాపురం గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో సర్పంచ్ చంద్రశేఖర్ను అవమానించిన వారిపై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేయాలని చాబాల గ్రామ సర్పంచ్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి జగదీష్ డిమాండ్ చేశారు. సభ వేదిక పైకి రానివ్వకుండా క్రిందని నిల్చోబెట్టి అవమానించడం దారుణం అన్నారు. అంటరానితనం నేరమని అందరూ ఒకటేనని కేవలం సూక్తులు చెబుతూ బిజెపి ఎమ్మెల్యేలుఆచరణలో మాత్రం వాటికి తిలోదకాలు ఇస్తున్నారని అన్నారు. ప్రస్తుత సమాజంలో అంటరానితనానికి తావు లేదన్నారు. దళితుల హక్కులను కాలరాయడమేనన్నారు. ఎస్సీ సామాజిక వర్గానికి చెందినవాడనే కారణంతో గ్రామ ప్రథమ పౌరుడిని అవమానించిన ఎమ్మెల్యే పార్థసారథి నాయకురాలు గుడిసె కృష్ణములపై సుమోటోగా ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## లింగ నిర్ధారణ అంశంపై ప్రైవేట్ వైద్యులతో ఆర్డీవో సమావేశం



ప్రైవేట్ వైద్యులతో ఆర్డిఓ మహేష్ సమావేశం

ధర్మవరం రూరల్ జూన్ 20 ప్రభాతవార్త

ధర్మవరం రెవిన్యూ డివిజన్లోని ప్రైవేట్ వైద్యులతో రెవిన్యూ డివిజన్ అధికారి మహేష్ ఆర్డీవో కార్యాలయంలో శుక్రవారం లింగ నిర్ధారణ అంశంపై ప్రైవేటు వైద్యలతో అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మహేష్ వైద్యులతో మాట్లాడుతూ లింగ నిర్ధారణ వలన ఆడ శిశువుల జననాల రేటు గణనీయంగా పడిపోయిందని ఆయన తెలిపారు. లింగ నిర్ధారణ నివారించేందుకు ప్రభుత్వం శిదిశివిదిగి యాక్ట్ 1994 తీసుకురావడం జరిగిందన్నారు. లింగ నిర్ధారణ చేయడం నేరమని వైద్యులకు అవగాహన కలిగించారు. ఏ ప్రైవేట్ హాస్పిటల్లో లింగ నిర్ధారణ చేసినట్లు రుజువైన ఫిర్యాదులు అందిన అలాంటి ఆసుపత్రులపై కఠిన చర్యలు తీసుకోబడునని ఆయన తెలిపారు. ప్రైవేట్ ఆసుపత్రి స్కానింగ్ సెంటర్ లపై ప్రభుత్వం వైద్యాధికారులు తరచూ తనిఖీలు నిర్వహించాలని ఆర్డీవో మహేష్ ఆదేశించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ మాధవి, ప్రభుత్వ, ప్రైవేట్ వైద్యులతో పాటు రోటరీ క్లబ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రజలకు సేవ చేసే భాగ్యం రెవెన్యూ శాఖకే దక్కింది. ..

**మాజీ రెవెన్యూ అధికారులను సన్మానించిన తహసిల్దార్ శ్రీధర్**

పెనుకొండ జూన్ 20 ప్రభాతవార్త



మాజీ రెవెన్యూ అధికారులను సన్మానిస్తున్న తహసిల్దార్ శ్రీధర్ డిప్యూటీ తహసిల్దార్ స్వాతి

రాష్ట్రంలో ప్రజలకు అత్యంత సేవ చేసే భాగ్యం రెవిన్యూ శాఖకి లభించిందని తహసిల్దార్ శ్రీధర్ అన్నారు శుక్రవారం పట్టణంలో తహసిల్దార్ కార్యాలయంలో నిర్వహించిన రెవిన్యూ దినోత్సవంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం తమకు కల్పించిన అధికారం వలన ప్రజలకు సేవలు అందిస్తున్నామన్నారు. తదనంతరం మాజీ ఎమ్మార్వో నాగభూషణం మాజీ విఆర్ఓ చలపతి లను ఆయన శాలువా కప్పి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు తదానంతరం మిఠాయిలు పంచుకొని రెవెన్యూ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు కార్యక్రమాలలో డిప్యూటీ తహసిల్దార్ కే స్వాతి, పలువురు వీఆర్వోలు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా రెవిన్యూ దినోత్సవ వేడుకలు



విశ్రాంత రెవెన్యూ అధికారి తిమ్మప్పను సన్మానిస్తున్న రెవెన్యూ సిబ్బంది.

వజ్రకరూరు జూన్ 20 ప్రభాతవార్త

వజ్రకరూరు మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో శుక్రవారం తహసిల్దార్ నరేష్ కుమార్ ఆధ్వర్యంలో రెవెన్యూ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు సంబంధించిన జనన,మరణ ధ్రువీకరణలతో మొదలుకొనిభూ వ్యవహారాలకు సంబంధించిన అనేకరకాల సేవలతో రెవెన్యూశాఖ పెను వేసుకుందన్నారు. సుపరిపాలనకు తొలిమెట్టు రెవిన్యూ వ్యవస్థ అని అన్నారు.ఈ శాఖకు 15వ శతాబ్దం నుంచే ఈశాఖ సేవలందిస్తుందన్నారు. అనంత జిల్లా తొలి కలెక్టర్ సర్ థామస్ మన్రో వంటి ఎందరో మహానుభావులు భూసంస్కరణలు, వ్యవస్థలను అందుబాటులోకి తెచ్చారన్నారు. దేశానికి స్వాతంత్రం రాక ముందు ఈస్ట్ ఇండియా పాలకులు 1786 జూన్ 20న రెవెన్యూ బోర్డు ఏర్పాటు చేశారని తెలిపారు ప్రతి సంవత్సరం జూన్ 20వ తేదిన రెవెన్యూ దినోత్సవ వేడుకలు నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. ప్రజలకు నిరంతర సేవలో ఉంటుందన్నారు. విశ్రాంత వీఆర్వో తిమ్మప్పను శాలువ పూలమాలతో ఘనంగా సత్కరించారు. రెవెన్యూ అధికారులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో రీ సర్వే డిప్యూటీ తహసీల్దార్ కేశవరెడ్డి, జేవీవీ జిల్లా కార్యదర్శి ఎంపీ మల్లికార్జున, రెవెన్యూ ఇన్స్పెక్టర్ సతీష్ కుమార్ వీఆర్వోలు భరత్, పట్టా దాదా ఖలందర్, సురేంద్ర, ఛత్రు నాయక్,మారెన్న, వన్నూరప్ప, జూనియర్ అసిస్టెంట్ కీర్తి, ఏ ఎస్ ఓ పర్వతప్ప తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రెవెన్యూ డే వేడుకలు

తాడిమర్రి జూన్ 20 (ప్రభాతవార్త)



రిటైర్డ్ విఆర్ఓ నరసయ్యను సన్మానిస్తున్న తహసిల్దార్ భాస్కర్ రెడ్డి

మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో శుక్రవారం రెవెన్యూ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. తహసిల్దార్ భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రిటైర్డ్ విఆర్ఓ నరసయ్యను పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సిఎస్‌డిటి శారద, జూనియర్ అసిస్టెంట్ దినేష్, వీఆర్వోలు రాముడు, ఓబులేష్‌తోపాటు బిజెపి నియోజకవర్గ కన్వీనర్ గంగులకుంట గోపాల్ రెడ్డి,కిష్టయ్య, శివంపల్లి రవీంద్రారెడ్డి తో పాటు వీఆర్ఏలు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ ।।వ యోగా డే ను విజయవంతం చేయండి

**ఎంపీడీవో రంగారావు**

తాడిమర్రి జూన్ 20 (ప్రభాతవార్త)

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న అంతర్జాతీయ యోగా డే ను విజయవంతం చేయాలని ఎంపీడీవో రంగారావు సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ సత్య సాయి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శనివారం ఉదయం 6,30 నుండి 8,30 వరకు నిర్వహించే ఈ కార్యక్రమానికి సంబంధించిన అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు, మరియు మండల ప్రజలు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తో పాటు మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల లోనూ అంతర్జాతీయ యోగా డే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి కావలసిన అన్ని ఏర్పాట్లను సంబంధిత పంచాయితీ కార్యదర్శులు దగ్గరుండి చూసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో విజయ శేఖర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత సబ్ డివిజన్ సేవలు పొందేందుకు దరఖాస్తు చేసుకోండి

**జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్..**

పుట్టపర్తి(కలెక్టరేట్), జూన్ 20, ప్రభాతవార్త

జాయింట్ పట్టాదారుల భూములకు ఉచిత సబ్ డివిజన్ సేవలు పొందుటకు ఈ నెల 30 లోపు ధరఖాస్తు చేసుకోవాలని శ్రీ సత్యసాయి జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామాలలో రీసర్వే పూర్తి అయిన అనంతరం, జాయింట్ పట్టాదారులుగా నమోదు అయిన రైతులు "అన్నదాత సుఖీభవ" తల్లికి వందనం" లాంటి అనేక ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలను పొందడంలో ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టిందన్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక సబ్ డివిజన్ డ్రైవ్ చేపట్టిందనీ, సాధారణంగా ఈ సేవకు నిర్ణయించిన రూ. 500/ రుసుముకు ప్రభుత్వం మినహాయింపు ఇచ్చి, కేవలం రూ. 50/ నామమాత్రపు ధరఖాస్తు రుసుముతో ఈ సేవను అందించనున్నట్లు తెలియజేశారు. ఈ రుసుము సంబంధిత గ్రామ సచివాలయాల్లో చెల్లించవచ్చనీ, ధరఖాస్తుదారులు జూన్ 30, 2025లోపు దరఖాస్తు చేసుకోవాలని ఈ తేదీ లోపు ధరఖాస్తు చేసిన వారికి మాత్రమే ఉచితంగా భూముల సబ్ డివిజన్ సేవలు అందుబాటులో ఉంటాయన్నారు. రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని తమ భూములకు సంబంధించి సబ్ డివిజన్ సేవలు పొందాలని జేసి ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

## సిపిఎం నాయకులు బి.శ్రీనివాసులుకు మాతృవియోగం

గుంతకల్లు, జూన్ 20 ప్రభాతవార్త



మృతి చెందిన శకుంతలమ్మ (ఫైల్‌ఫోటో)

సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి.శ్రీనివాసులు తల్లి శకుంతలమ్మ (82) వయోభారంతో శుక్రవారం ఉదయం మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఆ పార్టీ జిల్లా కార్యదర్శి నల్లప్ప వారి ఇంటికెళ్లి కుటుంబ సభ్యులను ఓదార్చి ఆమె మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అంతకుముందు వైసిపి యువ నాయకులు మంజునాథ్‌రెడ్డితో పాటు పలువురు శకుంతలమ్మ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు.

## సర్కారు స్టూడెంట్స్‌కు... డైనింగ్ సిట్టింగ్ లంచ్ సౌకర్యం

-చెట్టు నీడన ఇంకెన్నాళ్లు భోజనం చేస్తారని..రూ.8 లక్షలతో అధునాతన డైనింగ్ హాల్ ఏర్పాటు

-పారిశ్రామికవేత్త, సినీ నటుడు జిఎం రంగారావు గోరంట్ల బాలుర హైస్కూల్‌కు భోజనశాల షెడ్ ఏర్పాటు

-ప్రారంభోత్సవానికి హాజరైన డిప్యూటి డివైఇఓ పద్మప్రియ, ఎంపిడిఓ నరేంద్ర. నిర్మాత జిఎం సురేష్



డైనింగ్ హాల్‌ను ప్రారంభిస్తున్న దాత పారిశ్రామికవేత్త రంగారావు

గోరంట్ల, జూన్ 20 ప్రభాతవార్త

గోరంట్ల మోహన్‌రావు రంగారావు తాను పుట్టి పెరిగిన ప్రాంతంలోని తన మూలాలను ఎప్పటికీ మరిచిపోలేని విధంగా విజయవంతమైన వ్యాపారవేత్తగా గుర్తింపు పొందారు. జిఎం రంగారావు హైదరాబాదులోని ఆర్ఆర్‌జి ఇంజనీరింగ్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ స్థాపించి సిఎండిగా బాధ్యతలు చేపడుతున్నారు. ఈ నేపథ్యంలో తనలోని మానవత్వాన్ని చాటుకుంటూ అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ అందరి ప్రశంసలు పొందుతున్నారు. సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా తాము స్థాపించిన సంస్థ పేరిట వందలాది మంది విద్యార్థులకు ఉపయోగపడే విధంగా లక్షలాది రూపాయల ఖర్చుతో గోరంట్లలోని ప్రభుత్వ బాలుర హైస్కూల్ విద్యార్థుల సౌకర్యార్థం 8 లక్షల ఖర్చుతో అధునాతన డైనింగ్ హాల్ ఏర్పాటు చేసి సొంత ఊరిపై వున్న మమకారం పేద విద్యార్థులపై వున్న దాతృత్వాన్ని చాటుకున్నారు. దాదాపు 300 మంది ప్రభుత్వ హైస్కూల్ విద్యార్థుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన అధునాతన డైనింగ్ హాల్ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విద్యాశాఖ డిప్యూటి డివైఇఓ పద్మప్రియ, మండల ఎంపిడిఓ నరేంద్ర, సినీ నిర్మాత జి.ఎం సురేష్‌లు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా హైస్కూల్ ఆవరణలో ప్రధానోపాధ్యాయులు ఈశ్వర్‌ప్రసాద్ అధ్యక్షతన హైస్కూల్ ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రధానోపాధ్యాయులు గోపాల్, నౌషద్‌అలీ, రెడ్డికేశవ్‌ప్రసాద్ తదితరులు సమావేశంలో పాలుపంచుకున్నారు. సమావేశానికి ముందు లక్షలాది రూపాయలతో అధునాతంగా ఏర్పాటుచేసిన డైనింగ్ హాల్‌ను దాత రంగారావు చేతులమీదుగా రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వక్తలు మాట్లాడుతూ స్థానికంగా చదువు పూర్తి కాగానే సుదూర ప్రాంతమైన హైదరాబాదులో స్థిరపడి స్వసక్తితో అంచలంచెలుగా ఎదిగి అగ్ర శిఖరాలకు చేరుకున్నప్పటికీ స్వగ్రామంపై వున్న మమకారంతో నాడు విద్యాబుద్ధులు నేర్పిన పాఠశాలకు తన సంస్థ పేరిట ఎంతో కొంత సాయపడాలన్న లక్ష్యంతో లక్షలాది రూపాయల ఖర్చుతో విద్యార్థులకు అధునాతన డైనింగ్‌హాల్‌ను వేగవంతంగా నిర్మించి శుక్రవారం పాఠశాలకు జిఎం రంగారావు అప్పగించడం అభినందనీయమని ఇలాంటి మహోన్నత వ్యక్తులు సమాజానికి ఎంతో అవసరమని కొనియాడారు. అనంతరం దాత రంగారావు మాట్లాడుతూ తాను పుట్టి పెరిగిన గోరంట్ల ప్రాంతాన్ని విద్య నేర్పిన పాఠశాలను ఎన్నటికి మరువలేమని పలు వ్యాపారాల ద్వారా తాను సంపాదిస్తున్న వాటిలో కొంత భాగం సమాజ సేవకు ఉపయోగించాలన్న ఆలోచనతో తన స్వగ్రామంలోని ప్రభుత్వ హైస్కూల్‌కు మల్టిపుల్ సౌకర్యంగావుండే విధంగా అధునాతన భోజనశాలను నిర్మించినట్లు తెలిపారు. అనంతరం దాత రంగారావు, పద్మజ దంపతులను సమావేశానికి హాజరైన ముఖ్యఅతిథులు, హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమాల్లో బిజెపి మండల అధ్యక్షులు బోయ లక్ష్మినారాయణ, బొట్టు శ్రీనివాసులు, రామకృష్ణ, ఖగేంద్ర, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న డిప్యూటి డివైఇఓ

## మండల ఏపీవోగా కే.రవి

రాయదుర్గం జూన్ 20 ప్రభాతవార్త

రాయదుర్గం మండలం ఏపీవోగా కే రవి శుక్రవారం బాధ్యతలు చేపట్టారు సాధారణ బదిలీలో భాగంగా రాయదుర్గం మండల ఏపీఓగా బదిలీ కావడంతో ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం విధులు చేపట్టారు. రాయదుర్గం ఏపీవోగా పనిచేస్తున్న విజయభారతి పెద్దవడుగూరు పెద్దవడుగూరుకు బదులుకవడంతో అనంతపురం ఏపీడి ఆఫీస్ లో ఏపీవోగా పనిచేస్తున్న రవి రాయదుర్గం మండల ఏపీఓగా బదిలీ కావడంతో విధులోకి చేరారు సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ కూలీలకు పనులు కల్పించేందుకు కృషి చేస్తానన్నారు. మండలంలో ఉపాధి హామీ పనుల కల్పనలో తన వంతు కృషి చేసేందుకు సిబ్బంది సహకరించాలని కోరారు సందర్భంగా ఉపాధి అధికారులు సిబ్బంది ఏపీఓను ఆహ్వానించారు.

09ATP27_09ATP27.qxd 20-06-2025 PM 10:44 Page 1



## బాలికల గురుకులాన్ని తనిఖీ చేసిన ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు

-విద్యార్థినులు, ఇంచార్జ్ ప్రిన్సిపాల్‌తో మాట్లాడి సమస్యలపై ఆరా



డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సాంఘిక సంక్షేమ బాలికల గురుకులంలో విద్యార్థినుల కోసం వండిన భోజనాన్ని పరిశీలిస్తున్న దృశ్యం

ఉరవకొండ, జూన్ 20 ప్రభాతవార్త

ఉరవకొండ పట్టణంలోని శివరామిరెడ్డి కాలనీలోగల డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సాంఘిక సంక్షేమ బాలికల గురుకులాన్ని శుక్రవారం ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ డివిజినల్ సభ్యులు కౌకుంట్ల రవి, డాక్టర్ హరి ప్రసాద్ యాదవ్, మల్లికార్జున ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు గురుకులంలో ఎంత మంది విద్యార్థినులు



ఇంచార్జ్ ప్రిన్సిపాల్ జయమ్మతో మాట్లాడున్న ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ డివిజినల్ సభ్యులు కౌకుంట్ల రవి, డాక్టర్ హరిప్రసాద్ యాదవ్, మల్లికార్జున

చదువుకొంటున్నారు, సరైన సదుపాయాలు ఉన్నాయా లేదా, ఉపాధ్యాయుల కొరత, ఇతరత్రా సమస్యలు ఏవైనా ఉన్నాయా అని ఆరా తీశారు. పలువురు విద్యార్థినులతో మాట్లాడిన కమిటీ సభ్యులు ఉపాధ్యాయులు చదువు ఎలా చెబుతున్నారు, భోజనం ఎలా ఉంటోంది, ఏవైనా ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. సమస్యలుంటే తెలియజేయాలని వాటిని జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం అయ్యేలా కృషి చేస్తామని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా వంటగదిని సందర్శించి అక్కడ విద్యార్థినుల కోసం వండిన భోజనం నాణ్యతను పరిశీలించారు. అనంతరం కమిటీ సభ్యులు ఇంచార్జ్ ప్రిన్సిపాల్ జయమ్మతో సమావేశమైన చర్చించారు. దీంతో ఇంచార్జ్ ప్రిన్సిపాల్ జయమ్మ మాట్లాడుతూ ఇదివరకు గురుకులంలో కేర్ టేకర్లు ఉండేవారని ప్రస్తుతం లేకపోవడంతో ఆభారం ఉపాధ్యాయులపైనే పడుతోందన్నారు. శివరామిరెడ్డి కాలనీ చివరి నుండి గురుకులం వరకు కరెంటు స్తంభాలు, వీధి దీపాలు లేవని, రోడ్డు సదుపాయంలేక ఇబ్బందులు పడాల్సి వస్తోందని సిమెంటు రోడ్డు ఏర్పాటయ్యేలా చొరవ చూపాలని కోరారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు కౌకుంట్ల రవి, హరిప్రసాద్ యాదవ్, మల్లికార్జున మాట్లాడుతూ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళతామన్నారు. ఈ కార్యక్రమంలో మేజర్ గ్రామ పంచాయతీ వార్డు సభ్యుడు ఎం.రామాంజినేయులు, టీడీపీ నాయకులు బుడబుక్కల గోపాల్, యం.కేశవరాజు తదితరులు పాల్గొన్నారు.

## అనాథ పిల్లల ఆశ్రమానికి నిత్యవసరాలు అందించిన ఎస్‌బీఐ ఉద్యోగులు

-యూనియన్ దివంగత నేత తారక్‌నాథ్ వర్ధంతి సందర్భంగా సామాజికసేవ



అనాథ పిల్లల ఆశ్రమంలో నిత్యవసర వస్తువులను అందిస్తున్న భారతీయ స్టేట్ బ్యాంకు ఉద్యోగులు

ఉరవకొండ, జూన్ 20 ప్రభాతవార్త

పట్టణంలోని అనాథ పిల్లల ఆశ్రమానికి భారతీయ స్టేట్ బ్యాంక్ మెయిన్ బ్రాంచ్, బజార్ బ్రాంచ్ ఉద్యోగులు శుక్రవారం నిత్యవసర సరుకులు అందించారు. ఎస్‌బీఐ ఎస్‌యుఏసీ సంఘం ముఖ్య నాయకుడు దివంగత తారక్‌నాథ్ 21వ వర్ధంతి సందర్భంగా సామాజిక సేవా కార్యక్రమంలో భాగంగా ఆశ్రమానికి వెళ్లి అనాథ పిల్లల సమయంలో నిత్యవసర వస్తువులను ఆశ్రమ నిర్వాహకులు, ఫాస్టర్ సురేష్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌బీఐ ఎస్‌యుఏసీ కార్యదర్శులు వినోద్‌కుమార్, కాశీ, రెండు బ్రాంచ్‌ల సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా రెవెన్యూ డే వేడుకలు



వేడుకల్లో మాట్లాడుతున్న జడ్పిటిసి

అగళి, జూన్ 20 ప్రభాతవార్త

రెవెన్యూ దినోత్సవాన్ని రెవెన్యూ కార్యాలయ సిబ్బంది ఘనంగా జరుపుకున్నారు. రెవెన్యూ దినోత్సవ వేడుకలకు జడ్పిటిసి ఉమేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు మండల వ్యవస్థకు శ్రీకారం చుట్టారని, అదే విధంగా కర్షక పరిషత్‌లు ఏర్పాటు చేశారని, 2 రూపాయలకే కిలో బియ్యం పథకాలకు శ్రీకారంచుట్టారని తెలిపారు. బ్రిటీష్ హయాంలోనే రెవెన్యూ వ్యవస్థ ఉందని తహశీల్దారు సుబ్బారావు అన్నారు. మండ్రో కలెక్టర్‌గా సేవలు అందించారని, రామదాసు, అప్పుడు రెవెన్యూ తహశీల్దారుగా పని చేశారని, పురాతన కాలం నుంచే రెవెన్యూవ్యవస్థ ఉందన్నారు. ఈకార్యక్రమంలో ఆర్‌ఐ చంద్రశేఖర్ రావు, సర్పంచునరసింహమూర్తి, మార్కెట్‌ఆర్డుడైరెక్టర్లు ఎమ్మార్ శివరాములు, కెంచుయాదవ్, మండల ఉపాధ్యక్షులు గాయత్రి హేమంత్, నాయకులు తిప్పేస్వామి, రమేష్, మాజీ ఎంపిటిసి మల్లిక తదితరులు పాల్గొన్నారు.

**మడకశిరను రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయండి :**

మన మడకశిర నియోజకవర్గం ఉమ్మడి అనంతపురం జిల్లాకు ఎంత దూరం ఉందో, పుట్టపర్తికి కూడా దాదాపుగా అంతే దూరం ఉందని రెవెన్యూ సమస్యల పరిష్కారం కోసం రైతులు వందల కిలోమీటర్లు వెళ్లి వివరించాల్సిన పరిస్థితి ఉందని, ఆరోజు పని కాకపోతే మరో రోజు అప్పుడు పని కాకపోతే రెండు మూడు రోజులు జిల్లా కేంద్రంలోనే ఉండాల్సిన పరిస్థితి ఉందని అందుకే రైతుల కష్టాలను దృష్టిలో ఉంచుకుని మడకశిరను రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలని జడ్పిటిసి ఉమేష్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. తప్పకుండా మడకశిర రెవెన్యూ డివిజన్ అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఉపాధి హామీ ఏపీవోగా సుజాత బాధ్యతల స్వీకారం

వజ్రకరూరుకు బదిలీ అయిన విమల

ఉరవకొండ, జూన్ 20 ప్రభాతవార్త

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఉరవకొండ మండలం ఏపీవోగా జి.సుజాత శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేస్తున్నవిమలను ఇటీవలజరిగిన సాధారణబదిలీల్లో భాగంగా వజ్రకరూరు మండలానికి బదిలీచేశారు. ఆమె స్థానంలో ఆత్మకూరు మండల ఏపీవోగా పనిచేస్తున్న సుజాతను ఇక్కడికి నియమించగా ఆమె బాధ్యతలు చేపట్టారు.

## ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలల్లో జీవో నంబర్ 1ను పక్కాగా అమలు చేయండి

-ఎంఈఓకు విన్నవించిన వైఎస్సార్ విద్యార్థి విభాగం, జీవీఎస్‌ఎస్ నాయకులు



మండల విద్యాధికారి హెచ్.ఈశ్వరప్పకు వినతిపత్రం అందిస్తున్న వైఎస్సార్ విద్యార్థి విభాగం, జీవీఎస్‌ఎస్ నాయకులు

ఉరవకొండ, జూన్ 20 ప్రభాతవార్త

ఉరవకొండ ప్రాంతంలోని ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలల్లో జీవో నంబర్ 1ను పక్కాగా అమలు చేయాలని మండల విద్యాధికారి హెచ్.ఈశ్వరప్పకు వైఎస్సార్ విద్యార్థి విభాగం, జీవీఎస్‌ఎస్ నాయకులు కోరారు. పట్టణంలోని మండల వనరుల కేంద్రంలో వారు శుక్రవారం ఈ మేరకు ఆయనకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వైఎస్సార్ విద్యార్థి విభాగం నియోజకవర్గ అధ్యక్షుడు సాకే పురుషోత్తం మాట్లాడుతూ ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలల యాజమాన్యాలు జీవో నంబర్ 1ను అమలు చేయకుండా విద్యార్థులు, వారి తల్లిదండ్రులను మోసం చేస్తూ విచ్చలవిడిగా డోనేషన్లు, వేలాది రూపాయలు ఫీజులు వసూళు చేస్తున్నారన్నారు. విద్యార్థులకు స్టేషనరీ వస్తువులతోపాటు యూనిఫారమ్ వరకు అన్నీ అధిక ధరలకు విక్రయిస్తున్నారన్నారు. పాఠశాలలకు వచ్చే విద్యార్థులందరికీ సమానమైన విద్యను అందించకుండా ఈ-టెక్నో, ఐఐటీ, ఒలంపియాడ్ పేరుతో మభ్యపెట్టి అధిక ఫీజులు దండుకొంటున్నారని వాపోయారు. అనేక పాఠశాలలకు క్రీడామైదానం, కనీస వసతులు కూడా లేవని అయినా అనుమతులు ఇస్తున్నారన్నారు. నిబంధనలకు విరుద్ధంగా, అనుమతులు తీసుకోకుండానే కొన్ని పాఠశాలు అంతస్తుల మీద అంతస్తులను నిర్మిస్తూ విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారన్నారు. అలాంటి పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకోకపోతే పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జీవీఎస్‌ఎస్ మండల అధ్యక్షులు ఎరుకల మహేంద్ర, వైఎస్సార్ విద్యార్థి విభాగం నాయకులు షేక్ ఇర్ఫాన్, శివరాజ్, అంజి తదితరులు పాల్గొన్నారు.

## బూదగవి గ్రామంలో రూ.2.5 లక్షలతో నూతన తాగునీటి పైప్‌లైన్

-తాగునీటి సమస్య పరిష్కారమవుతుందని హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజలు

ఉరవకొండ, జూన్ 20 ప్రభాతవార్త



తాగునీటి నూతన పైప్‌లైన్ ఏర్పాటు పనులు జరుగుతున్న దృశ్యం

మండల పరిధిలోని బూదగవి గ్రామంలో తాగు నీటి సమస్య పరిష్కారాని కిగాను దాదాపు 2.5 లక్షల రూపాయల నిధులతో నూతన తాగునీటి పైప్‌లైన్ ఏర్పాటు చేయడం జరిగిందని టీడీపీ నాయకులు, గ్రామ మాజీ సర్పంచ్ సి.చిరంజీవి శుక్రవారం తెలిపారు. రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, టీడీపీ సీనియర్ నాయకులు పయ్యావుల శ్రీనివాసులు సహకారంతో స్థానిక సుంకలమ్మ దేవాలయం వద్దనుండి బీసీ కాలనీ వరకు నూతన పైప్‌లైన్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పైప్‌లైన్ ఏర్పాటు ద్వారా గత కొంత కాలంగా ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీటి సమస్య పరిష్కారం అయిందన్నారు. కాగా నూతన పైప్‌లైన్ ఏర్పాటు చేయడంపై గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి శ్రీరాములు, టీడీపీ నాయకులు భీమన్న, చక్రి, అఖిల్, తిమ్మప్ప, హర్షవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడిగా మఠం చంద్రశేఖర్ ఏకగ్రీవ ఎన్నిక

బ్రహ్మసముద్రం జూన్ 20 ప్రభాతవార్త



ఎన్నికైన వారిని సన్మానిస్తున్న దృశ్యం

కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు ఆదేశాలు మేరకు, మండల కన్వీనర్ పాలబండ్ల శ్రీరాములు ఆధ్వర్యంలో శుక్రవారం సంతే కొండాపురం గ్రామ కమిటీ ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది. గ్రామ కమిటీ అధ్యక్షుడిగా మఠం చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శిగా మంజునాథ, ఉపాధ్యక్షులుగా గొల్ల నాగరాజు, కార్య నిర్వాహక కార్యదర్శులుగా తిమ్మరాజు, ఆనంద్, చనమల్ల, కోశాధికారి చనమల్ల, కార్యదర్శులు నాగేంద్ర, చనమల్ల, మంజు వీరిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. కార్యక్రమంలో సర్పంచ్ వనిత మల్లికార్జున, క్లస్టర్ ఇంచార్జ్ వన్ అంకె ఓబులేసు, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ ఉమాదేవి విరుపాక్షి, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రపంచ యోగ దినోత్సవం విజయవంతం చేయండి

అమరాపురం జూన్ 20 ప్రభాతవార్త



ఎంపీడివో

మండల కేంద్రంలో నేడు శనివారం ఉదయం జరిగే ప్రపంచ యోగా దినోత్సవ వేడుకను విజయవంతం చేయాలని ఎంపీడీవో రామారావు, ఈ ఓ ఆర్ డి సుధాకర్ లు తెలిపారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో యోగా దినోత్సవం సందర్భంగా యోగా కార్యక్రమాలను ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమానికి మండలంలోని ఉపాధ్యాయులు విద్యార్థులు అన్ని శాఖల అధికారులు అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ సందర్భంగా శుక్రవారం క్రీడా మైదానాన్ని అధికారులు సందర్శించారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

ఏపీఎస్పీడీసీఎల్ ఆపరేషన్ గుంతకల్లు డీఈఈ

**ఉరవకొండ, జూన్ 20 ప్రభాతవార్త** : 33 కేవీ విద్యుత్ లైన్ లో ముందస్తు మరమ్మతులు కారణంగా 33 కేవీ ఉరవకొండ ఫీడర్ నందు శనివారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏపీఎస్పీడీసీఎల్ గుంతకల్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె.నాగేంద్ర శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మరమ్మతుల కారణంగా విద్యుత్ సరఫరా లో జరిగే అంతరాయాన్ని వజ్రకరూరు మండలంలోని వ్యవసాయ, గృహ వినియోగదారులు గమనించి సహకరించాలని ఆయన కోరారు.

## అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని విజయవంతం చేయండి.

రాయదుర్గం జూన్ 20 ప్రభాతవార్త

శనివారం ఉదయం 6గంటలకు యోగాలో అందరూ పాల్గొనండి. ప్రజలకు ప్రభుత్వవిప్ కాలవ విజ్ఞప్తి. ఆరోగ్య పరిరక్షణకు యోగా అత్యుత్తమ సాధనగా ఉపకరిస్తుందని ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు సూచించారు. యోగా ప్రాధాన్యతను ప్రతి ఒక్కరూ గుర్తించి శనివారం రాయదుర్గం పట్టణంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహించబోయే అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. కళాశాల మైదానంలో జరుగుతున్న యోగా దినోత్సవ ఏర్పాట్లను శుక్రవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రజల జీవన విధానంలో యోగా ఓ భాగం కావాలనే ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఆకాంక్షకు అనుగుణంగా రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు యోగకు ప్రత్యేక గుర్తింపునకు ప్రయత్నం చేస్తున్నారన్నారు. పీఎం లక్ష్య సాధనలో భాగంగా అంతర్జాతీయ స్థాయిలో యోగా ప్రాముఖ్యతను చాటి చెప్పటానికి రాష్ట్రంలో భారీ ఎత్తున ఒకే రోజు లక్ష ప్రాంతాల్లో యోగాకు సన్నాహాలు జరుగుతున్నాయన్నారు. అదే విధంగా రాయదుర్గం పట్టణంలో శనివారం యోగా దినోత్సవం పురస్కరించుకొని వేలాది మందితో యోగాకు ఏర్పాట్లు చేశామన్నారు. పార్టీలకు, కుల మతాలకు అతీతంగా సంస్థలు, వ్యక్తులు, ప్రజలు విచ్చేసి విజయవంతం చేయాలని సూచించారు. ఆరోగ్య సూత్రాలు భాగంగా పలువురు రోజువారీ యోగాను అభ్యసిస్తున్నారన్నారు. యోగా రానివారు కూడ మీకు వచ్చినంతలో ప్రాణాయామం, ఆసనాలు వేయొచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ హనుమంత రెడ్డి, పురుషోత్తం, గాజుల వెంకటేశులు, కడ్డీపూడి మహబూబ్ బాషా, కాలవ సన్నన్న, తదితరులు పాల్గొన్నారు.

## గౌడనహళ్లి సచివాలయాన్ని సందర్శించిన టీడీపీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ మూర్తి



సచివాలయ సిబ్బందితో మాట్లాడుతున్న డాక్టర్ శ్రీనివాసమూర్తి

మడకశిర జూన్ 20 ప్రభాతవార్త:

మండల పరిధిలోని గౌడనహళ్లి పంచాయితీ లో గ్రామ సచివాలయాన్ని రాష్ట్ర టీడీపీకార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ మూర్తి సందర్శించారు. సచివాలయం సిబ్బందిని కలిసి ప్రజలకు ప్రభుత్వ సంక్షేమపథకాలు సక్రమంగా అందుతున్నాయ ఎంత మందికి అందుతున్నాయి అని అడిగారు. ఇంకా మెరుగైన సౌకర్యాల కొరకు ప్రభుత్వం నుండి సహకారం అందించడానికి మేము కృషి చేస్తామని సచివాలయం సిబ్బంది కి తెలియచేసి గ్రామ ప్రజలను పలకరించి వివరాలు అడిగి తెలుసుకొన్నారు. ఈ కార్యక్రమం లో మండల కన్వీనర్ లక్ష్మీ నారాయణ డాక్టర్ సెల్ అధ్యక్షులు డాక్టర్ కొంకల్లు కృష్ణ మూర్తి గౌడన హళ్లి టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## హిందూ స్మశానవాటికకు స్థలం కేటాయించాలి - బిజెపి

గుత్తి, జూన్ 20 ప్రభాతవార్త



ఆర్డీఒకు వినతిపత్రం అందచేస్తున్న దృశ్యం

గుత్తి పట్టణంలో ప్రజల సౌకర్యార్థం హిందూస్మశానవాటికు స్థలం కేటాయించాలని బిజెపి నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు వారు శుక్రవారం గుంతకల్లు ఆర్డీఒ శ్రీనివాస్‌కు వినతిపత్రం అందచేశారు. కనీసం ఐదు ఎకరాల స్థలాన్ని కేటాయించాలని వారు ఆయనను కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు వెంకప్ప, ప్రధాన కార్యదర్శి నూర్‌హసన్‌బాష, మండల కన్వీనర్ చంద్రశేఖర్, జిల్లా ఉపాధ్యక్షుడు బావిగడ్డ ఓబులయ్య, అసెంబ్లీ కో కన్వీనర్ ఆదినేని రామాంజనేయులు, కిసాన్ మోర్చా ఉపాధ్యక్షుడు బాబయ్య రాయల్, మాజీ అధ్యక్షుడు నారాయణరెడ్డి, ప్రేమ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## రైలు కిందపడి వ్యక్తి ఆత్మహత్య

గుత్తి, జూన్ 20 ప్రభాతవార్త



రైలు కిందపడి వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన దృశ్యం

గుత్తి జిఆర్‌పి పరిధిలో జక్కలచెరువు గ్రామ సమీపంలో శుక్రవారం చిట్టి బోతుల రామాంజనేయులు (45) అనేవ్యక్తి రైలుకింద పడి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుతునికి భార్య సుజాత, ఇద్దరు సంతానం వున్నారు. గత మూడు సంవత్సరాల క్రితం అతడు భార్యతో విడాకులు తీసుకున్నాడు. అలాగే కుటుంబ కలహాల కారణంగా తాను ఆత్మహత్య చేసుకుంటున్నట్లు కుటుంబీకులకు ఫోన్ చేసి ఈ అఘాయిత్యానికి పాల్పడ్డాడు. ఈ సంఘటనపై రైల్వే పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులకు ఘన సన్మానం



ఉపాధ్యాయులను సన్మానిస్తున్న మండల విద్యాధికారి

బెలుగుప్ప, జూన్ 20 ప్రభాతవార్త

మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల విద్యాధికారి మల్లారెడ్డి ఆధ్వర్యంలో ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి, ప్రధానోపాధ్యాయులు వెంకట ప్రసాద్‌లు మాట్లాడుతూ.. బదిలీపై వెళ్లడం సర్వసాధారణమన్నారు. ఈ సందర్భంగా వారి సేవలను కొనియాడి, పూలమాలలు వేసి శాలువాతో సత్కరించారు. డ్రిల్ టీచర్ మాట్లాడుతూ.. 10వ తరగతి పరీక్షల్లో మండల టాపర్‌గా నిలిచిన జిల్లా పరిషత్ పాఠశాలకు ఉపాధ్యాయుల కృషి వల్లే వచ్చిందని కొనియాడారు. పాఠశాలకు పూర్వ విద్యార్థులు విరాళాలతో, పిల్లల క్రీడలకు సంబంధించిన క్రికెట్, హాకీలాంటి క్రీడలకు డ్రిల్ వేయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మైనర్ బాలిక కనపడటం లేదు

బెలుగుప్ప, జూన్ 20 ప్రభాతవార్త

బెలుగుప్ప మండల పరిధిలో కోనంపల్లి గ్రామానికి చెందిన ఎరికల మైనర్ బాలిక నిన్నటి రోజు(గురువారం) నుంచి కనపడటం లేదని బాలిక తండ్రి బెలుగుప్ప పోలీసు స్టేషన్‌లో శుక్రవారం ఫిర్యాదు చేసినట్లు ఎఎస్ఐ రామదాసు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## లక్షలతో ఎనుములపల్లి చెరువు కాలువ పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే

పుట్టపర్తి టౌన్, జూన్ 20, ప్రభాతవార్త



పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

మున్సిపాలిటీ పరిధి లోని ఎనుములపల్లి చెరువు కాలువ పనులను శాసన సభ్యురాలు పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ప్రారంభించారు. శుక్రవారం ఈ పనులను భూమి పూజ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బుక్కపట్నం చెరువు కట్ట పటిష్టతకు 13.43 లక్షలు, ఎనుములపల్లి చెరువు కాలువ పనులకు 2.09 లక్షలు ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. వచ్చే మూడేళ్లలో నియోజకవర్గంలోని 193 చెరువుల తో పాటు రిజర్వాయర్లను కృష్ణా జలాలతో నింపడమే లక్ష్యంగా పనిచేస్తామని చెప్పారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీ నెరవేర్చుతామన్నారు. ఇప్పటినుంచే చెరువులు కాలువలు మరమ్మత్తు పనులు పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఒకవైపు సంక్షేమంతో పాటు మరోవైపు అభివృద్ధికి కూటమి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. అనంతరం పట్టణంలోని అన్నా క్యాంటీన్ ను తనిఖీ చేశారు. ప్రజలకు నాణ్యమైన రుచికరమైన ఆహారాన్ని అందించాలని నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ కన్వీనర్ రామాంజనేయులు, మాజీ మున్సిపల్ చైర్మన్లు బెస్త చలపతి, పి సి గంగన్న, టిడిపి జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ, ఊరు వాకిలి సురేష్, జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి పత్తి చంద్రశేఖర్, దయ్యాల ఉమాపతి, గంగాద్రి, మాధవి తదితరులు పాల్గొన్నారు.

## జడ్పీహెచ్‌ఎస్ స్కూల్లో ఏర్పాట్లను పరిశీలించిన ఎంపీడీవో, ఎంఈఓ, దేశం నాయకులు

రొద్దం. జూన్ 20 ప్రభాతవార్త.

మండల కేంద్రమై న రొద్దం ప్రభుత్వ పాఠశాల ఆవరణంలో శనివారం



ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎంపీడీవో ఎంఈఓ దేశం నాయకులు.

జరిగే యోగ కార్యక్రమ ఏర్పాట్లను ఎంపీడీవో రాంకుమార్ ఎంఈఓ జయ భాస్కర్ హెడ్మాస్టర్ లక్ష్మీ నారాయణమ్మ దేశం నాయకులు మాధవ నాయుడు నరహరి పరిశీలించడం జరిగింది. అధికారులు తెలియజేస్తూ శనివారం ఉదయం 6 గంటలకు స్కూల్ సిబ్బంది విద్యార్థులు మండల అధికారులు ప్రజలు యోగా కార్యక్రమానికి హాజరుకావాలని యోగాకు వచ్చే ప్రతిఒక్కరూ తెల్లబట్టలు వేసుకొని యోగచేయడానికి మ్యాట్ తీసుకురావాలని తెలియజేయడం జరిగింది ఆంధ్రప్రదేశ్లోని విశాఖపట్నంలో రేపు అంతర్జాతీయ యోగా దినోత్సవం జరగనుంది ఈ సందర్భంగా మండల వ్యాప్తంగా పాఠశాలల్లో సచివాలయాల్లో ప్రతి ఒక్క ప్రభుత్వ కార్యాలయంలో యోగ కార్యక్రమం నిర్వహించాలని తెలియజేయడం జరిగింది అనంతరం కొత్తగా జెడ్ పి హెచ్ స్కూల్ హెడ్మాస్టర్ గా బాధితులు స్వీకరించిన లక్ష్మీనారాయణమ్మకు దేశం నాయకులు మాధవ నాయుడు నరహరి నీరు గంటి వీరాంజనేయులు చంద్రశేఖర్ స్కూల్ కమిటీ చైర్మన్ సురేష్ లు సన్మానించడం జరిగింది పిల్లలకు సన్న బియ్యం భోజనం ఏర్పాట్లను పరిశీలించి పిల్లలను భోజన సౌకర్యాలు ఎలా ఉన్నాయని అడిగి తెలుసుకోగా పిల్లలు సంతృప్తి వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో ఈఓఆర్డి గోవిందప్ప పంచాయతీ సిబ్బంది మహమ్మద్ రఫీక్ డీలర్లు సిద్ధన్న ఉమాశంకర్ ఫీల్డ్ అసిస్టెంట్ నరసింహామూర్తి వేణుగోపాల్ ఓబులేసు పెద్దచికల్ రెడ్డి తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం పాడి పరిశ్రమ అభివృద్ధికి నిరంతర కృషి

రొద్దం, జూన్ 20 ప్రభాతవార్త.



పాడి రైతులకు సబ్సిడీ దాన బస్తాలు అందజేస్తున్న దేశం నాయకులు.

50 శాతం సబ్సిడీతో పాడి పశువుల రైతులకు నాణ్యమైన దాన పంపిణీ చేస్తున్నాము నిరంతరం పాడి రైతుల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం అనుగుణంగా నాణ్యమైన పోషకాలతో కూడిన దాన పంపిణీ చేయడం జరుగుతుందని అధికారులు దేశం నాయకులు పంపిణీ కార్యక్రమంలో తెలియజేశారు ఈ సందర్భంగా డిప్యూటీ డైరెక్టర్ గిరిజ అసిస్టెంట్ డైరెక్టర్ శివ శంకర్ నాయక్ శ్రీరాములు జి నాగేంద్ర దేశం నాయకులు నరహరి చంద్రమోళి మాధవ నాయుడు చిన్నప్పయ్య ట్రైలర్ ఆంజనేయులు పాడి రైతుల గురించి మాట్లాడుతూ పాడి పరిశ్రమపై ఆధారపడి జీవించే రైతులకు పశువుల చెట్లను మంజూరు చేయడంతో పాటు పాడి పశువులకు నాణ్యమైన పోషకాలతో కూడిన దాన పంపిణీ చేయడం చాలా సంతోషంగా ఉందని మండల పరిధిలోని 95 మంది రైతులకు 50 సబ్సిడీ ధరతో 1110, రూపాయల విలువగల50, కిలో దానా ప్యాకెట్లను555 రూపాయలకే పంపిణీ చేయడం హర్షించదగ్గ విషయమని తెలియజేశారు ఈ అవకాశాన్ని పాడి రైతులు సద్వినియోగం చేసుకొని పాడి పరిశ్రమను మరింత ముందుకు తీసుకెళ్లాలని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో తెదేపా యువ నాయకుడు అరుణ్ రెడ్డి సిద్దన్న ఉమా శంకర్ పెద్ద చెక్కల రెడ్డి చంద్రశేఖర్ వెటర్నరీ సిబ్బంది మండల పరిధిలోని రైతులు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించిన ఆర్డిఓ వసంతబాబు



ఆసుపత్రి పాత భవనాన్ని పరిశీలిస్తున్న ఆర్డిఓ వసంతబాబు

బెలుగుప్ప, జూన్ 20 ప్రభాతవార్త

బెలుగుప్ప మండల కేంద్రంలో స్థానికంగా ఇటీవల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంగా ఉన్న ఆసుపత్రి పాత భవనాన్ని ఆర్డిఓ వసంతబాబు పరిశీలించారు. ఇటీవలే నూతన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేయడంతో పాత భవనాన్ని తహశీల్దారు కార్యాలయంగా ఏర్పాటుకు జడ్పి నిధులను విడుదల చేయడానికి మంత్రి పయ్యావుల కేశవ్ సుముఖత చూపడంతో దానికి మరమ్మత్తులు చేయించి తహశీల్దారు కార్యాలయంగా వినియోగించేందుకు చర్యలు చేపట్టినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యదర్శి మల్లికార్జున, పెద్ద తిప్పయ్య, తహశీల్దారు అనిల్‌కుమార్, ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

